
# శ్రీసన్నిధానం

**ప్రత్యేక సంచిక**



# సమతామూర్తిని సేవించగ రారండి!!




కనరో భాగ్యము....

సమతామూర్తి ఆవిష్కరణోత్సవం...!!

భాగ్యనగర వాసులేకాదు, భారతదేశ వాసులందరూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భక్తపరివారం తరలి వస్తున్నారు. ఆవిష్కరణ మహోత్సవాన్ని చూసి తరించడానికి యావత్ ప్రపంచ దేశాల ప్రజలు ఉత్కంఠతతో తరలి రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. చూసు వారలకు చూడ ముచ్చటట!!




సమతామూర్తి ప్రాజెక్టు ఆలోచన వచ్చినప్పటి నుంచి శ్రీశ్రీశ్రీ చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి కంటిమీద కునుకు లేకుండా కృషిచేస్తూనే ఉన్నారు. నిర్మాణంలోని ప్రతి అంశాన్ని సునిశితంగా గమనించి తగు సలహాలు ఇచ్చారు. ఆవిష్కరణ ఘట్టానికి కూడా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఆలోచన, అకుంఠిత దీక్ష అడుగడుగునా కనిపిస్తోంది.

ఇది ఇలా ఉంటే ముందుగా ముచ్చింతల దర్శించిన వారికి ఎంత భాగ్యము చేసుకున్నామో! అని అనుకునేవారే అందరూ!!

ఈ మహత్తర ఘట్టం తిలకించి మా భావాలలో మీకు అక్షర దృశ్యకావ్యాన్ని 'శ్రీసన్నిధానం' రూపంలో ఇవ్వాలన్న తలంపుతో మా మీ 'శ్రీసన్నిధానం' బృందం తరలి వెళుతోంది. అన్నీ టీవీలలో వీక్షించవచ్చు కానీ ప్రత్యక్షంగా వీక్షించిన వారి అనుభూతి వేరుగా వుంటుంది. ఆ అనుభూతిని శ్రీసన్నిధానం పాఠకులతో అక్షరరూపంలో పంచుకోవాలని మాకు ఉంటుంది. కనుక కొద్దిగా వేచి ఉండండి. మీరు నచ్చే మెచ్చే సమాచారంతో త్వరలోనే మీ 'శ్రీసన్నిధానం' సంచిక సహస్రాబ్ది సమారోహ వార్తా కధనాలతో మీముందు సిద్ధంగా ఉంటుంది.

సహస్రాబ్ది సమారోహ కార్యక్రమాల వైభవం నిత్య నూతనం. ప్రముఖులు రాష్ట్రపతి, ప్రధాని మోదీ రాక, తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు రాక, సీఎం కేసీఆర్ పర్యవేక్షణ. ప్రధాన ఘట్టాలు ప్రతిరోజూ ఒక ఆకర్షణ. కార్యక్రమ వివరాలు ఇప్పటికే ప్రకటించారు. సహస్రాబ్ది సమారోహ ఉత్సవాలు ఫిబ్రవరి 3న: అగ్ని ప్రతిష్ట అష్టాక్షరి జపం; 5న: ప్రధాని మోదీ రాక, రామానుజాచార్య మహా విగ్రహావిష్కరణ; జాతికి అంకితం 8, 9 తేదీల్లో: ధర్మసమ్మేళనం; 9న: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రాక; 10న: సామాజిక నేతల సమ్మేళనం 11న: సామూహిక ఉపనయనం: 12న: విష్ణు సహస్రనామ పారాయణం: 13న: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాక; నిత్యపూజా మూర్తి విగ్రహానికి తొలిపూజ; 14న: మహా పూర్ణాహుతి ఇత్యాది మహత్తర ఘట్టాలు మనకు ఆవిష్కృతమవుతాయి. ఆధ్యాత్మి క్షేత్ర ఆవిష్కరణే కాదు జాతికి అంకితం చేయడం ఒక ప్రత్యేకఘట్టం. కనీ వినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు.

శ్రీరామానుజ సహస్రాబ్ది వేడుకలకు ఇప్పటికే ముచ్చింతల్ ముస్తాబు అయింది. యాగశాలల నిర్మాణం. 108 దివ్యదేశ



మాదిరి ఆలయాల నిర్మాణంతో 45 ఎకరాల్లో రూ.1000 కోట్లతో దివ్యక్షేత్రం వైభవంగా దర్శనం ఇచ్చే 216 అడుగుల ఎత్తు రామానుజుల సమతామూర్తి పంచలోహ విగ్రహం కనిపిస్తోంది. దిగువ గర్భగుడిలో 120 కిలోల బంగారంతో శ్రీరామానుజ 'నిత్యపూజా మూర్తి' దర్శనం ఇస్తారు. సమతామూర్తి చుట్టూ 108 ఆలయాలు ఆ మధ్యలో భారీ మండపం ఒక ప్రత్యేక ఆకర్షణ. వాటినిర్మాణం ప్రాచీన శిల్పకళాకృతులు అబ్బుర పరుస్తున్నాయి.

పద్మపీఠంపై పద్మాసనంలో ఆసీనుడిగా త్రిదండ ధారుడై.. ముకుళిత హస్తాలతో దివ్య తేజస్సుతో కూడిన శ్రీరామానుజుల సమతామూర్తిని అలాగే కను చూపుతిప్పుకోకుండా చూడాలనిపించే వైభవం. వెయ్యేళ్ల క్రితం నడయాడిన సమతామూర్తి జగద్గురు శ్రీరామానుజాచార్యులు మళ్లీ మనకు దర్శనమివ్వనున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో 45 ఎకరాల విస్తీర్ణంలో శిల్పకళా శోభితమైన కళ్లు చెదిరే నిర్మాణాలు, పుడమి తల్లి చిరుమందహాసం. ఎటు చూసినా హాయిగొలిపే పచ్చదనం. ఆధ్యాత్మిక సుగంధాల మధ్య 216 అడుగుతో గర్వంగా జగతికి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటి చెపుతూ గర్వంగా నిలిచిన నిగర్వి, మనసెరిగిన మానవతామూర్తి దర్శనానికి తరలిరండి అంటూ ప్రపంచ ప్రజలకు ఆహ్వానం పలుకు తున్నట్లుగా ఉంది.

శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి సంకల్పంతో ముచ్చింతల్ దివ్యక్షేత్ర పనులు 2016లో ప్రారంభమయ్యాయి. 45 ఎకరాల విస్తీర్ణంలో రూ.1000 కోట్లతో పనులు జరిగాయి. పల్లవ, చోళ, చాళుక్య, కాకతీయ, విజయనగర నిర్మాణ శైలులను మేళవించి నిర్మాణాలు జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన 2700 మంది శిల్పులు పాల్గొన్నారు. ప్రధానంగా.. సమతామూర్తి 216 అడుగుల మహా పంచలోహ విగ్రహాన్ని చైనాలో తయారు చేయించారు. దీని బరువు 1800 కిలోలు. తొమ్మిది నెలల పాటు శ్రమించి..1600 భాగాలుగా విగ్రహాన్ని తయారు చేశారు. ఆ భాగాలను మనదేశానికి తీసుకొచ్చిన తర్వాత చైనాకు చెందిన 60 మంది నిపుణులొచ్చి విగ్రహ రూపునిచ్చారు. వాతావరణ మార్పులను తట్టుకొని వెయ్యేళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా కూర్చున్న భంగిమలో ఉన్న అత్యంత ఎత్తయిన విగ్రహాల్లో ఈ సమతామూర్తి విగ్రహం రెండోది కావడం విశేషం. మహా విగ్రహం కింద విశాలంగా ఉన్న గర్భగుడిలో 120 కిలోల బంగారు విగ్రహ రూపంలో రామానుజులు నిత్యపూజామూర్తిగా దర్శనం ఇస్తారు. ఈ విగ్రహం చుట్టూ సప్తవర్ణ కాంతులు ప్రసరించే విధంగా ఏర్పాట్లు చేశారు. విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు వేదికను సిద్ధం చేశారు.

దేశం నలుమూలల నుంచి 5వేల మంది ఋత్వికులు శ్రీరామనుజాచార్యుల సహస్రాబ్ది ఉత్సవాలకు తరలి వస్తున్నారు. 144 యాగశాలల్లో 1035 హోమకుండాల నిర్మాణం ఒక అద్భుతం. హోమశాలల నిర్మాణం 35 ఎకరాల విస్తీర్ణంలో పర్ణశాలలనను తలపించే నిర్మాణాలు. వాటిని ఇప్పుడే దర్శించడానికి వెళ్లినవారు. అహో!! ఏమి నిర్మాణాలు అత్యద్భుతం. ఇది ఇలా ఉంటే నిరంతరం జరిగే హోమ ప్రక్రియకు రెండు లక్షల కిలోల ఆవు నెయ్యిని వినియోగిస్తున్నారు. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని దేశీయ ఆవుల నుంచి సేకరించిన స్వచ్ఛమైన నెయ్యిని ఇందుకు వినియోగిస్తున్నారు. రుత్వికులు హోమాల్లో పారాయణాల్లో పాల్గొంటారు. కోటి సార్లు అష్టాక్షరి మహా మంత్రాన్ని జపిస్తారు. వర్ణించడానికి మాటలు రావు.

అద్భుత ఆవిష్కరణ ఘట్టానికి రండి తరలి రండి!! తరించండి!! ఆవిష్కరణ విషయాలు విశేషాలు మీముందు వెంట వెంటనే ఆవిష్కరించడానికి శ్రీసన్నిధానం సిద్దగా ఉంది.





నేత మనోఫలకం

పండుగ వేడుక వాతావరణం... స్వామి వారి ఆశ్రమం చేరిన ఎల్లారెడ్డిపేట వాలంటీర్స్, నామ సంకీర్తన



